నేడు, రేపు నీటి సరఫరా బంద్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి పరిధిలో ఈ నెల 9, 10 తేదీల్లో నీటి సరఫరా ఉండదని జీఎం హరిశంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గోదావరి ఫేజ్-1 దయా వాల్వుల మార్పు పనుల్లో భాగంగా 48 గంటల పాటు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కూకట్‌పల్లి, వివేకానందనగర్, భాగ్యనగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్‌నగర్, మోతీనగర్, గాయత్రినగర్, కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, బాలానగర్, హస్మత్‌పేట్ సెక్షన్ల పరిధిలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా ఉండదన్నారు. రెండు రోజుల ముందు నుంచి లైన్‌మెన్స్ ద్వారా నీటి వినియోగదారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలోని వసుంధర హాస్పిటల్ వద్ద 33కేవీ లైన్‌లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కూకట్‌పల్లి వై జంక్షన్, మూసాపేట్ బస్టాపు, పవర్‌నగర్, జీహెచ్‌ఎంసీ వార్డు ఆఫీస్, శివశక్తినగర్, టి.అంజయ్యనగర్, కియా సర్వీస్ సెంటర్, వసుంధర హాస్పిటల్స్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జడ్సీ అపూర్వ్‌చౌహాన్


అధికారులతో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు8 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 10 ఫిర్యాదులు అందాయి. అనంతరం అధికారులతో జడ్సీ సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ట్రస్టు నిర్వాహకులు, దివ్యాంగులతో కార్పొరేటర్ నర్సింహ యాదవ్

దివ్యాంగులను చంటి బిడ్డల్లా చూసుకోవాలి

● కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను చంటి బిడ్డల్లా చూసుకోవాలని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ ట్రస్టు నిర్వాహకులకు సూచించారు. హస్మత్‌పేట లయన్ స్టోన్ కాలనీలోని శ్రావణ్ దివ్యాంగుల పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభ్యుదయ ట్రస్టు వారు దివ్యాంగుల పాఠశాల నడపడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక వసతులను కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంకితభావంతో సేవలందిస్తున్న ట్రస్టు చైర్మన్ జీవీ రమణ, బాలమ్మ, టీచర్లు రుద్రమదేవి, ప్రకాష్, నివేదిత, కీర్తనలను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింహ, యాదగిరి, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


క్రైస్తవ పెద్దలతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

క్రైస్తవ సంఘాలకు అండగా ఉంటా

● కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లోని క్రైస్తవ సంఘాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ హామీనిచ్చారు. పీస్ టెంపుల్ చర్చి ఆవరణలో సోమవారం ఫతేనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన కార్పొరేటర్ పాస్టర్లకు తన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డేవిడ్, పాస్టర్లు, ఫెలోషిప్ నాయకులు జాన్‌పాల్, మాథ్యూ, పరంజ్యోతి, సునీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ఘనంగా ప్రార్థనా మందిరం వార్షికోత్సవం

హైదర్‌నగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్ కమ్యూనిటీహాల్‌లో బేతేనియా ప్రార్థన మందిరం 25వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవరెండ్ ఏఈ సీయోనురాజు, పాస్టర్ ఆర్‌పీ దాస్, బ్రదర్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 28, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 45, కాకరకాయ 26, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 45, క్యారెట్ 40, గోబీపువ్వు 25, దొండకాయ 45, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 53, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

భౌ..బోయ్ కుక్కలు

- కూకట్‌పల్లిలో వీధి కుక్కల బెడద
- వీధుల్లోకి వెళ్లాలంటే జంకుతున్న జనం
- స్పందించని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు


కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో వీధి కుక్కల సంచారం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్దా అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక రాత్రి సమయంలో బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. పాదచారులతో పాటు ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కుక్క కాటుకు గురైన వారందరూ చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. వీధి కుక్కల బెడద నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భయపడుతున్న జనం..

కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. కేపీహెచ్‌బీ ఫేజ్-1, 2, భువన విజయం, రమ్యా గ్రౌండ్, టెంపుల్ బస్టాపు, ధర్మారెడ్డి ఫేజ్-1 ప్రాంతాల్లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటున్నాయి. వసతి గృహాలు, పార్కులు, మైదానాలు పరిసర ప్రాంతాల్లో చెత్తకుప్పలు, వ్యర్థాలు నిలవ ఉన్న చోట కుక్కలు పదుల సంఖ్యలో చేరుతున్నాయి. దీంతో ఉద్యోగ నిమిత్తం తెల్లారకముందే ఇంటి నుంచి బయటకు రావాల్సిన జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు, ఇతరత్రా పనుల మీద వచ్చే వారు బిక్కు బిక్కుమంటూ రోడ్లమీదకు వస్తున్నారు. చివరకు ఇంటికి సమీపంలో ఉన్న కిరాణ దుకాణానికి వెళ్లాలన్నా కుక్కలను చూసి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని, కుక్కల నియంత్రణకు శస్త్ర చికిత్సలు చేయాలని స్థానికులు కోరుతన్నారు.

వీధి కుక్కలను కట్టడి చేయాలి



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో వీధి కుక్కలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రెండు నెలల క్రితం జలమండలి ఉద్యోగికి కుక్క కరిస్తే మూడు వారాలు ఆస్పత్రి చుట్టు తిరిగాడు. పదుల సంఖ్యలో కుక్కలు తిరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలి.

- పాడుగు అప్పారావు, మాజీ వార్డు మెంబర్, కేపీహెచ్‌బీ ఏడోఫేజ్

కుక్కలకు నిరంతర వ్యాక్సిన్..

వీధి కుక్కలకు ఎప్పటికప్పుడు గుర్తించి వ్యాక్సిన్ ఇస్తున్నాం. శస్త్ర చికిత్స అనంతరం ఎక్కడ పట్టుకున్నామో మళ్లీ అక్కడే విడిచిపెడుతున్నాం. కుక్క కాటు జరిగిన ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. కుక్కల ప్రవర్తన గమనిస్తూ ఉండాలి. కుక్కలకు ఆహారాన్ని నివాసాలకు దూరంగా పెట్టాలి. కుక్కలు మన ఇల్లు, కాలనీకి రక్షణగా ఉంటాయన్న విషయం గుర్తించాలి.

- డా.పాల్, వెటర్నరీ విభాగం, జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

● కార్పొరేటర్లు సతీష్‌గౌడ్, నర్సింహయాదవ్


కేపీహెచ్‌బీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శిరీష

ఫతేనగర్/ ఓల్డుబోయినపల్లి సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఫతేనగర్, ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, ముద్దం నర్సింహయాదవ్‌లు అధికారులను కోరారు. సోమవారం ఫతేనగర్ డివిజన్ వాల్మీకీనగర్‌లోని శివాలయం ఆనుకుని ఉన్న కాలనీలో రూ.20లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ సతీష్‌గౌడ్, ఓల్డుబోయినపల్లి డివిజన్ గంగపుత్ర సంఘం బస్తీలో రూ.12లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ నర్సింహ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం మల్లికార్జున్‌నగర్ రోడ్ నంబర్ 4లో నర్సింహయాదవ్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ నాక్ ఇంజనీర్ మనోజ్, బీఆర్‌ఎస్ నాయకులు భిక్షపతి, చందు, మల్లికార్జున్, ప్రవీణ్, శ్రవణ్, ఓల్డుబోయినపల్లి డివిజన్ ఏఈ ఆశ, జలమండలి మేనేజర్ యాదగిరి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీకాంత్, ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకుడు జంగయ్య, నర్సింహ, మనోహర్ యాదవ్, గంగపుత్ర సంఘం బస్తీ నాయకులు, మల్లికార్జున్‌నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీ కనకదుర్గమ్మ ఆలయం పక్కన సీసీ రోడ్డు పనులకు సోమవారం కార్పొరేటర్ పగడాల శిరీష శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ బాబురావు, ప్రభాకర్‌గౌడ్, లక్ష్మీరాజ్యం, ధనలక్ష్మి, స్వప్న, మోజేష్, దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై ఆన్‌లైన్ సదస్సు

హైదర్‌నగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో రిషి యూబీఆర్ మహిళా కళాశాలలో ఏఐసీటీఈ ద్వారా మంజూరైన ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ(అటల్) వేదికగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్‌డీపీ)పై ఆరు రోజుల ఆన్‌లైన్ సదస్సును సోమవారం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీడీవీఎల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జిలానీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 285 మంది అధ్యాపకులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ స్తంభం పునరుద్ధరణకు వినతి

అల్లాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శివాజినగర్ కూడలిలో ప్రమాదకరంగా మారిన హై-మాస్ట్ లైట్ స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ సబీహ బేగంకు విన్నవించారు. సోమవారం హై-మాస్ట్ లైట్ స్తంభాన్ని కార్పొరేటర్ పరిశీలించి వెంటనే నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎలక్ట్రిషియన్ వంశీ, విజయ్‌గౌడ్, జ్ఞానేశ్వర్, బాలయ్య, నవీన్, మల్లేష్, రాంబాబు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.


ఏసీఎస్‌ఓ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెండింగ్ రేషన్ కార్డులను మంజూరు చేయండి

● కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు సివిల్ సప్లై అధికారిని కోరారు. ఈ మేరకు సోమవారం ఫిరోజ్‌గూడ కార్యాలయంలో బాలానగర్ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి కల్యాణ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందడం పట్ల వారంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టి ప్రసన్నకుమార్, పుష్పారెడ్డి, డివిజన్ సెక్రటరీ మహేందర్, హేమంత్, శివ, సోషల్‌మీడియా కన్వీనర్ గజానంద్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు హర్షద్ సోను, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

● బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి కాంతారావు


మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంతారావు, రాజేశ్వర్‌రావు తదితరులు

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి వారు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్‌రావు, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి, రాములు, రేణుక, లక్ష్మి, వెంకటరమణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి: సత్యం శ్రీరంగం

బాలానగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్యం శ్రీరంగం పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవాలని బీజేపీ కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు. కామారెడ్డిలో ఈ నెల 15 నిర్వహించే బీసీ రిజర్వేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను సత్యం శ్రీరంగం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న వినాయక నిమజ్జనాలు


ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జనాల ప్రక్రియ కొనసాగుతోంది. నగరంలో 11 రోజులకు నిమజ్జన ప్రక్రియ ముగిసినా.. కూకట్‌పల్లిలో 14 రోజుల పాటు నిమజ్జన వేడుకలు నిర్వహిస్తారు. దీంతో కూకట్‌పల్లిలోని ఐడీఎల్ ట్యాంక్‌లో మంగళవారం కూడా నిమజ్జనాల ప్రక్రియ కొనసాగించే దిశగా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఇక నిమజ్జనానికి ఉపయోగించే క్రేన్స్ బుధవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉండనున్నాయి. ఆలోపు వచ్చే గణనాథులను నిమజ్జనం చేయాలని ఆపరేటర్లకు సంబంధిత అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.


ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సబీహాబేగం

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో ముస్లిం సోదరులు సోమవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్, అల్లాపూర్ కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, సబీహ బేగం, మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకుడు మహ్మద్ సోఫీ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖాజా, సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, యాదగిరి, రాజేశ్‌గౌడ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

భవన అక్రమ నిర్మాణంపై చర్యలేవి?

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా భవనాలను నిర్మిస్తున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వసంతనగర్‌లో ప్లాట్ నంబర్ 213లో నిర్మాణదారుడు ఈ నెల 7న ఎటువంటి అనుమతి లేకుండానే రోడ్డు తవ్వేశాడు. విషయం తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, జలమండలి అధికారులు అతనిపై చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. ఈ విషయంపై సోమవారం డీఈఈ శంకర్, డీసీ ఇస్లావత్ చర్చించుకున్నారు. దీనిపై ఎలా ముందుకు వెళ్తారన్నది ఒకటి, రెండు రోజుల్లో తెలియనుంది.

భవనం పైనుంచి దూకి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య


వీర్రాజు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఓ రిటైర్డ్ ఉద్యోగి కూకట్‌పల్లిలో తను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కైత్లాపూర్ మెయిన్‌రోడ్డు మెరీనా స్కై గేటెడ్ కమ్యూనిటీ పెందుర్తి వీర్రాజు (67), సత్యవతి దంపతులు ఏడాది కాలంగా నివాసం ఉంటున్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి అయిన వీర్రాజుకు 2020లో మెదడులో బ్లడ్ క్లాట్ అయింది. అప్పటి నుంచి ఆయన నరాల బలహీనతతో బాధపడుతుండేవారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న నయం కాకపోవడంతో సోమవారం ఉదయం తను నివాసం ఉండే ఫ్లాట్ బాల్కానీ నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. వీర్రాజు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం


అదృశ్యమైన మణిరామ్‌దాస్

హైదర్‌నగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెయింటింగ్ కార్మికుడు, బాలానగర్ పీఎస్ పరిధిలో గృహిణి అదృశ్యమయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన సుజయ్ మణిరామ్‌దాస్(27) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి అడ్డగుట్టలో ఓ నిర్మాణ సంస్థలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఆగస్టు 10న పనిచేస్తున్న సంస్థ నుంచి మణిరామ్‌దాస్ బయటకు వెళ్లి ఇక రాలేదంటూ ఆగస్టు 20న సైట్ కాంట్రాక్టర్ భవేష్ మణిరామ్ సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. సొంత ఊరికి సైతం రాకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికారు. ఎలాంటి ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో గృహిణి ..

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గృహిణి అదృశ్యమైన సంఘటన బాలానగర్‌లోని శోభనా కాలనీ అక్షయ్ ఎన్‌క్లేవ్‌లో జరిగింది. బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన దినేశ్‌కుమార్ రామ్, జ్యోతిదేవి (38)లు భార్యాభర్తలు. వీరికి ముగ్గురు సంతానం. బతుకుదెరువు కోసం బిహార్ నుంచి వచ్చిన వారు అక్షయ్ ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్నారు. ఈ నెల 6న ముగ్గురు పిల్లలతో కలిసి దినేశ్‌కుమార్ ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జనాలు చూసేందుకు వెళ్ళాడు. రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చే సరికి భార్య కనిపించలేదు. ఆమె కోసం బస్తీ మొత్తం గాలించిన ఆమె కన్పించలేదు. వెంటనే ఆయన బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న ఒక వ్యక్తిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

● కూకట్‌పల్లి ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి


అక్షరాస్యతపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికతను నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి చెందని దేశాల్లో హింస, ఇతర సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం 73.9 కోట్ల మందికి ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలు లేవన్నారు. శత శాతం అక్షరాస్యత దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యం, భాగ్య, సక్కుబాయి, దమయంతి, రేణుక, వీఎస్‌ఎస్‌సీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

నల్లగండ్ల ప్రధాన రహదారికి మరమ్మతులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ప్రధాన రహదారికి మరమ్మతులపై అధికారులతో చర్చించారు. స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. స్థానింగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని కార్పొరేటర్ అన్నారు.


అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

డివిజన్ సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ సమావేశం

గచ్చిబౌలి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అధికారులతో సమావేశమై చర్చించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, చేయాల్సిన పనులను కార్పొరేటర్ అధికారులకు వివరించారు. సీసీరోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని, గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ పనులు ప్రారంభించాలని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష, బీజేపీ నాయకులు హన్మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పాస్టర్లు

ఘనంగా ప్రార్థన మందిరం వార్షికోత్సవం

హైదర్‌నగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్ కమ్యూనిటీహాల్‌లో బేతేనియా ప్రార్థన మందిరం 25వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవరెండ్ ఏఈ సీయోనురాజు, పాస్టర్ ఆర్‌పీ దాస్, బ్రదర్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ కార్మికుడి అదృశ్యం



హైదర్‌నగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): పెయింటింగ్ కార్మికుడు అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్రకు చెందిన సుజయ్ మణిరామ్ దాస్(27) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి అడ్డగుట్టలో ఓ నిర్మాణ సంస్థలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఆగస్టు 10వ తేదీన పనిచేస్తున్న సంస్థ నుంచి మణిరామ్‌దాస్ బయటకు వెళ్లి ఇక రాలేదంటూ ఆగస్టు 20న సైట్ కాంట్రాక్టర్ భవేష్ మణిరామ్ సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. సొంత ఊరికి సైతం రాకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికారు. ఎలాంటి ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై ఆన్‌లైన్ సదస్సు

హైదర్‌నగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో రిషి యూబీఆర్ మహిళా కళాశాలలో ఏఐసీటీఈ ద్వారా మంజూరైన ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ(అటల్) వేదికగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్‌డీపీ)పై ఆరు రోజుల ఆన్‌లైన్ సదస్సును సోమవారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 285 మంది అధ్యాపకులు సదస్సులో పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీడీవీఎల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జిలానీ ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించి మాట్లాడారు.

భవనం పైనుంచి దూకి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఓ రిటైర్డ్ ఉద్యోగి కూకట్‌పల్లిలో తను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కైత్లాపూర్ మెయిన్‌రోడ్డు మెరీనా స్కై గేటెడ్ కమ్యూనిటీ పెందుర్తి వీర్రాజు (67), సత్యవతి దంపతులు ఏడాది కాలంగా నివాసం ఉంటున్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి అయిన వీర్రాజుకు 2020లో మెదడులో బ్లడ్ క్లాట్ అయింది. అప్పటి నుంచి ఆయన నరాల బలహీనతతో బాధపడుతుండేవారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న నయం కాకపోవడంతో సోమవారం ఉదయం తను నివాసం ఉండే ఫ్లాట్ బాల్కనీ నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. వీర్రాజు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

● పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం


మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న సత్యం శ్రీరంగం తదితరులు

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్యం శ్రీరంగం పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవాలని బీజేపీ కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు. కామారెడ్డిలో ఈ నెల 15 నిర్వహించే బీసీ రిజర్వేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను సత్యం శ్రీరంగం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి


సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపకమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న రఘునాథ్‌రెడ్డి తదితరులు

చందానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ అధికారులకు సూచించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్,చందానగర్ డివిజన్లకు చెందిన ప్రజల నుంచి 16 ఫిర్యాదులు అందాయి. ఇంజనీరింగ్ విభాగానికి 4, టౌన్ ప్లానింగ్ విభాగానికి 9, రెవెన్యూ విభాగానికి 1, ఇతర విభాగాలకు 2 ఫిర్యాదులు వచ్చాయి. చందానగర్ డివిజన్ వేమన్న వీకర్ సెక్షన్ కాలనీలోని ఇళ్లకు నంబర్లు కేటాయించాలని కోరుతూ కాలనీవాసులతో కలిసి సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, బతుకమ్మ పండుగకు చెరువులను, కోనేరులను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. హఫీజ్‌పేట్ డివిజన్‌లో పారిశుధ్య పనులు సరిగా జరగడం లేదని, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హఫీజ్‌పేట్ స్మశానవాటికలో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలు కాలనీలవాసులతో కలిసి బీజేపీ నాయకుడు మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు.

సురక్షా ఎన్‌క్లేవ్‌లో రోడ్లపై వర్షం నీరు నిలుస్తుందని, దీంతో ఈగలు, దోమలకు స్థావరంగా మారుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. మక్తా మహబూబ్‌పేట్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని, వాటిని నియంత్రించాలని కాలనీవాసులు కోరారు. మంజీర రోడ్డు నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈఈ దుర్గాప్రసాద్, ఏఎంసీలు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్‌లో సమస్యలపై ఫిర్యాదు..

గచ్చిబౌలి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్‌లో శ్రీరాంనగర్ ఏ,బీ బ్లాక్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఉపకమిషనర్ ప్రశాంతికి స్థానికులు ప్రజావాణిలో వినపతి పత్రం అందజేశారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు కోరారు. స్పందించిన డీసీ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్మికులు, ప్రజాప్రతినిధులు


సంతాప సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్

ఎల్లయ్య సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

● కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతీ కార్మికుడికి సొంత ఇల్లు, మెరుగైన వైద్యసౌకర్యాలు, వసతుల కోసం అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధుడు ఎల్లయ్య సేవలు బీహెచ్‌ఈఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు రెహమాన్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాలు, అసోసియేషన్‌ల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎల్లయ్య చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పా నగేష్‌యాదవ్ మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమం, పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం శ్రమించిన ఎల్లయ్య జ్ఞాపకార్థం భెల్ చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమలో అడుగుపెట్టే ప్రతీ కార్మికుడికి సంస్థ చరిత్ర తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అధికార కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడుతూ.. కార్మిక సంఘాల మధ్య పోటీ, విభేదాలు ఉన్నప్పటికీ పరిశ్రమ అభివృద్ధి కార్మికుల హక్కుల సాధనకోసం అందరూ ఏకతాటిపైకి వచ్చేవారన్నారు. ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింలు, సీనియర్ కార్మిక నాయకులు దామోదర్‌రెడ్డి, జాషువా, బాలకిష్టయ్య, వలీఉద్దీన్, కొండారెడ్డి, జాషువా తదితరులు ఎల్లయ్య, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, నాయకులు గంగాధర్, శ్రీరాములునాయక్, శ్రీధర్, రాజేందర్ తదితరులు పాల్గొని కార్మిక నాయకుడు ఎల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ కష్టాలు


లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిలిచిన వాహనాలు

చందానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్ విహార్, తారానగర్, చందానగర్, గంగారం, హుడాకాలనీ, మియాపూర్, మాదీనగూడ తదితర ప్రాంతాలకు చెందిన వారు విద్య, ఉద్యోగాల నిమిత్తం లింగంపల్లి అండర్ బ్రిడ్జ్ కిందినుంచి గచ్చిబౌలి, నానక్‌రాంగూడ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్‌కు వెళ్తూ ఉంటారు. వారంతా లింగంపల్లి అండర్ బ్రిడ్జి కింద నుంచే రాకపోకలు సాగిస్తారు. ఈ క్రమంలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండడంతో 5 నిమిషాల సమయానికి అరగంట వరకు పడుతుందని పలువురు అంటున్నారు. సోమవారం ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


ట్రస్టు నిర్వాహకులు, దివ్యాంగులతో కార్పొరేటర్ నర్సింహ

దివ్యాంగులను చంటి బిడ్డల్లా చూసుకోవాలి

● కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను చంటి బిడ్డల్లా చూసుకోవాలని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ ట్రస్టు నిర్వాహకులకు సూచించారు. హస్మత్‌పేట లయన్ స్టోన్ కాలనీలోని శ్రావణ్ దివ్యాంగుల పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభ్యుదయ ట్రస్టు వారు దివ్యాంగుల పాఠశాల నడపడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక వసతులను కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంకితభావంతో సేవలందిస్తున్న ట్రస్టు చైర్మన్ జీవీ రమణ, బాలమ్మ, టీచర్లు రుద్రమదేవి, ప్రకాష్, నివేదిత, కీర్తనలను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింహ, యాదగిరి, మహేష్ పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

● హెచ్‌ఎం విజయలక్ష్మి

కూకట్‌పల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికతను నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం 73.9 కోట్ల మందికి ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలు లేవన్నారు. శత శాతం అక్షరాస్యత దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యం, భాగ్య, సక్కుబాయి, దమయంతి, రేణుక, వీఎస్‌ఎస్‌సీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి వేగవంతం

● బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు


ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంతారావు, రాజేశ్వర్‌రావు

బాలానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి వారు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్‌రావు, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.


రోడ్లపై తిరుగుతున్న పందులు

కాలనీల్లో పందుల స్వైరవిహారం

గచ్చిబౌలి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్‌లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. హుడా ట్రేడ్‌సెంటర్, పాపిరెడ్డికాలనీ, నెహ్రూనగర్, గోపీనగర్, నేతాజీనగర్ వంటి ప్రాంతాల్లో పందుల సంచారం రోజురోజుకు పెరుగుతుందని ఈ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన పదేళ్లలో పందుల సంచారం ఉండేది కాదని, ఇటీవల కాలంలో మళ్లీ పందుల సంచారం పెరిగిందని తెలిపారు. ప్రజలు అనారోగ్యాల పాలవుతారంటూ పందుల నివారణకు జీహెచ్‌ఎంసీ అధికారులు గతంలో కఠిన చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల పందుల పెంపకం దార్లు యథేచ్ఛగా కాలనీల్లోకి తీసుకువచ్చి వదిలేస్తున్నారని, అధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెరుచుకున్న ఆలయాలు.. సంప్రోక్షణతో దర్శనాలు ప్రారంభం

భెల్‌కాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం ఉదయం మూతపడ్డ దేవాలయాలు సోమవారం తెల్లవారుజామున నిర్వహించిన శుద్ధి, సంప్రోక్షణతో తెరుచుకున్నారు. బీహెచ్‌ఈఎల్, ఎంఐజీకాలనీ, ఎల్ఐజీ, విద్యుత్‌నగర్ తదితర ప్రాంతాల్లోని అన్ని ప్రధాన,అంతరాలయాలు, ఉపాలయాల్లో సోమవారం ఉదయం మూలవిగ్రహాలకు శుద్ధి నిర్వహించారు. ఆలయాల ప్రాంగణమంతా సంప్రోక్షణ చేసి గ్రహణ విడుపు పూజలు జరిపారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వరస్వామి ఆలయంలో నిత్యాభిషేకాలతో పాటు విశేష అర్చనలు, శాంతిపూజలు జరిగాయి. అభిషేక లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఉదయం గ్రహణ శాంతి పూజలు నిర్వహించారు. స్వామివారి మూల విగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, అర్చనలు చేశారు. సుగంధపుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.


విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

విద్యతోనే సమాజాభివృద్ధి

చందానగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా చందానగర్ డివిజన్ భిక్షపతి ఎన్‌క్లేవ్‌లోని న్యూగుడ్స్ షెపర్డ్ ప్రత్యేక అవసరాల పునారవాస కేంద్రం విద్యార్థులకు స్టేషనరీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామియాదవ్ మాట్లాడుతూ.. సామాజిక వెనుకబాటుతనానికి నిరక్షరాస్యతే కారణమన్నారు. ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటుతనానికి ప్రధాన కారణం నిరక్షరాస్యత అని భావించి యూనెస్కో సెప్టెంబర్ 8ని అక్షరాస్యత దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మల్లేష్, విష్ణుప్రసాద్, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇరు సంస్థల ప్రతినిధులు

అనురాగ్ యూనివర్సిటీతో ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్ అవగాహన ఒప్పందం

రాయదుర్గం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అంతరిక్ష పరిశోధనలు, ఆవిష్కరణల్లో ముందంజలో నిలవాలనే లక్ష్యంతో అనురాగ్ యూనివర్సిటీ కీలక అడుగు వేసింది. ఉపగ్రహ రంగంలో విజయాలు సాధిస్తున్న హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష స్టార్టప్ ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్‌తో సహకరించేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు సోమవారం రెండు సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్‌ను సందర్శించిన సంస్థ ప్రతినిధులు అధునాతన ఆవిష్కరణలను అనురాగ్ యూనివర్సిటీ బృందానికి వివరించారు. కేవలం 10నెలలోనే రూపొందించి ఇస్రో ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వీ-డి2 ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన భారతదేశపు తొలిసాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ నానో శాటిలైట్ జానూస్-1 గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఇరు సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.


ఆస్పత్రి ఎదుట బైఠాయించిన బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు

విద్యుత్ షాక్‌తో కంప్రెషర్ ఆపరేటర్ మృతి

మియాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లో భవన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సూర్యాపేట నాగారానికి చెందిన ఓర్సు శ్రీను (39) కంప్రెషర్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విధుల్లో భాగంగా సోమవారం మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లో నిర్మాణ పనులకు వచ్చాడు. సెల్లార్‌లో ఉన్న బండరాయిని తవ్వేందుకు పనులు ప్రారంభించాడు. మధ్యాహ్న సమయంలో పనిలో ఉండగా బోర్ మోటార్ వైర్ నుంచి కరెంట్ ప్రవహించి శ్రీను విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన కార్మికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే శ్రీను మృతిచెందినట్లు చెప్పారు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న మియాపూర్ పోలీసులు బాధితులకు నచ్చజెప్పి ఆందోళన విరమించేలా చర్యలు తీసుకున్నారు.

సార్లూ.. ఇటు వైపు చూడరూ..?

- భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- వాహనదారులు, స్థానికుల అగచాట్లు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సంజీవయ్యనగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. నిత్యం ఎక్కడో ఓ చోట మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు నీరు లీకవుతూ ఇండ్లలోకి చేరుతుంది. దుర్వాసన రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంజీవయ్యనగర్ 2వ రోడ్డులో పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఇండ్లలోకి మురుగు చేరడంతో భోజనం కూడా చేయలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు ఈ సమస్యను తీసుకెళ్లినా వారు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.


సంజీవయ్యనగర్ రోడ్డులో రోడ్డుపై పారుతున్న మురుగునీరు


ఓ ఇంట్లోకి చేరిన డ్రైనేజీ నీరు

అధికారులు పట్టించుకుంటలేరు


సంజీవయ్యనగర్ 2వ రోడ్డులో ప్రతీ రోజు మురుగునీటి లీకేజీతో ఇబ్బందులు పడుతున్నాం. ఇంట్లోకి మురుగుచేరడం వల్ల దుర్వాసనతో పిల్లలు భోజనం కూడా చేయలేకపోతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడంలేదు. - శ్రీధర్, స్థానికుడు

ఆలయం వరకు మురుగే..


మురుగునీరు లీకవుతూ జయ శంకర్ సార్ విగ్రహం నుంచి సంజీవయ్యనగర్ వెళ్లే రోడ్డులో పోచమ్మ ఆలయం వరకు పారుతుంది. అధికారులు మా బస్తీపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి. వేణుగోపాల్, స్థానికుడు

నిత్యం బురదమయమే

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, బాపూనగర్ సరిహద్దు రోడ్డు నిత్యం బురదమయంగా మారుతోంది. వరద నీటికి తోడు డ్రైనేజీ మురుగు లీకవుతూ రోడ్లపై గుంతల్లో నిలుస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నేళ్ల క్రితం వేసిన రోడ్డు కావడంతో పూర్తిగా శిథిలమైపోయింది. మురుగు నిలువకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు గుంతల్లో నిలిచిన మురుగు

జీడిమెట్ల డివిజన్‌లో...

మ్యాన్‌హోల్ నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో కొన్ని నెలలకే మ్యాన్‌హోల్ మూతలు రోడ్డులోకి కూరుకుపోయి, గుంతగా ఏర్పడింది. జీడిమెట్ల డివిజన్ లోని సుచిత్రా ప్రధాన రహదారి నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలోని మ్యాన్‌హోల్ మూతలు రోడ్డు అడుగున కూరుకుపోవడంతో వాహనదారులు అదుపు తప్పి, కింద పడిపోతున్నారు. ఈ రోడ్డు 24 గంటలు రద్దీగా ఉండడంతో సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సాగర్ టైలర్స్ సమీపంలో నిర్మించిన మ్యాన్‌హోల్ కూరుకు పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.


బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డు కిందికి కూరుకు పోయిన మ్యాన్‌హోల్

పేట్‌బషీరాబాద్‌లో...



పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): 24 గంటలు రద్దీగా ఉండే ప్రధాన రహదారి చౌరస్తాలో మ్యాన్‌హోల్ పాడైపోయింది. పాడైపోయిన మ్యాన్‌హోల్ వద్ద నాలుగు పోల్స్ చుట్టూ ప్లాస్టిక్ కవర్లు ఏర్పాటు చేసి, నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస నగర్‌కు వెళ్లే నందిని మెడికల్ హాల్ సమీపంలోని రహదారిలో మ్యాన్‌హోల్ పాడైపోయింది. దీంతో ఈ దారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, డీసీఎం రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ శ్రేణులు

రోడ్లను బాగు చేయకుంటే నిరాహార దీక్ష

సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు బస్తీలలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ గుంతలుగా మారడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమామహేష్‌యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట, రావి నారాయణరెడ్డినగర్, ద్వారకానగర్ తదితర ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదల వల్ల రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయని, రావినారాయణరెడ్డినగర్ పరిసరాలలో నాలాను నిర్మించి సమీపంలో ఉన్న గుంతలను పూడ్చకపోవడం వల్ల అటువైపు ప్రజలు వెళ్లలేక పోతున్నారన్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు మిన్నకుండిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ నిర్మాణాలలో ప్రజలు అధికంగా నివాసం ఉండడం వల్ల నిబంధనల ప్రకారం వేయించిన డ్రైనేజీ పైప్‌లైన్‌లు సరిపోవడంలేదని అన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసురత్నం, కె.స్వామి, హరినాథ్‌రావు, ప్రవీణ్, శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


లింగంగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్

మాజీ చైర్మన్ లింగంగౌడ్ సేవలు మరువ లేనివి

రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎంతో మంది నిరుపేదలకు కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ బి. లింగంగౌడ్ సేవలు అందించారని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. స్వర్గీయ లింగంగౌడ్ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని ఆయన ఘాట్, విగ్రహాలకు కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అభిమానులతో కలిసి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ సేవాభావాన్ని కొనసాగిస్తున్నామన్నారు. కుత్బుల్లాపూర్‌లో తన తండ్రి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డినగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మాజీ వార్డు మెంబర్లు, లింగంగౌడ్ అభిమానులు పాల్గొన్నారు.


కూన శ్రీనివాస్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పురోహితులు

కోటి దీపోత్సవానికి రండి

గాజులరామారం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారంలో జరిగే నకులేశ్వరీదేవి సిద్ధి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమానికి కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్‌కు పురోహితులు నందూ, లిల్‌రాజ్, నర్సింహా, ఆలయ కమిటీ వారు షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కోటి దీపోత్సవ కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

పెయింటింగ్ కార్మికుడి అదృశ్యం



హైదర్‌నగర్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): పెయింటింగ్ కార్మికుడు అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్రకు చెందిన సుజయ్ మణిరామ్‌దాస్ (27) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి అడ్డగుట్టలో ఓ నిర్మాణ సంస్థలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఆగస్టు 10వ తేదీన పనిచేస్తున్న సంస్థ నుంచి మణిరామ్‌దాస్ బయటకు వెళ్లి ఇక రాలేదంటూ ఆగస్టు 20న సైట్ కాంట్రాక్టర్ భవేష్ మణిరామ్ సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. సొంత ఊరికి సైతం రాకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికారు. ఎలాంటి ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మహానగర్ ఎస్టేట్‌లోని పార్కు

పార్కుకు 'కళ' తెచ్చారు..

అధ్వానంగా ఉన్న పార్కును అభివృద్ధి చేసిన జీహెచ్ఎంసీ అధికారులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు ఆ ప్రాంతంలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ కళావిహీనంగా కనిపించే ఆ పార్కును జీహెచ్ఎంసీ అధికారులు అభివృద్ధి చేశారు. జీడిమెట్ల డివిజన్‌లోని మహానగర్ ఎస్టేట్ పార్కులో చుట్టు పక్క కాలనీల వాసులు చెత్తను పడవేయడంతో ఆ ప్రాంతం గుండా వెళ్లాలంటే పాదచారులు, ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇటీవల రూ.6లక్షలతో మహానగర్ ఎస్టేట్‌లోని పార్కును అభివృద్ధి చేసి, చుట్టు పక్కల కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. పార్కులో వాకింగ్ ట్రాక్, మొక్కలు, బెంచీలు ఏర్పాటు చేసి మొరం, ఎర్రమట్టిని పోశారు. అందరిని ఆకట్టుకునేలా పార్కులో పూల మొక్కలను నాటారు. పార్కు అందుబాటులోకి రావడంతో కాలనీ వాసులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు.


పార్కులో మొక్కలు, బెంచీలు

బాలుడిపై వీధికుక్కల దాడి



బౌరంపేటలో కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు, గాయపడిన బాలుడు

దుండిగల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిపై వీధికుక్కలు దాడి చేశాయి. మున్సిపల్ పరిధిలోని బౌరంపేట గ్రామంలో రెండేళ్ల వయస్సు గల భవిష్ సోమవారం ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధికుక్కలు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలై రక్త స్రావం కావడంతో తల్లి దండ్రులు సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రికి తరలించారు. బౌరంపేటలో గతంలో నలుగురిపై కుక్కలు దాడి చేశాయి. శునకాలు గ్రామంలో గుంపులు గుంపులుగా తిరుగుతూ వచ్చి పోయేవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. కుక్కలకు వ్యాక్సిన్ వేయించి మళ్లీ గ్రామాల్లోనే వదిలి పెడుతున్నారని, ఆకలికి తట్టుకోలేక వీధి శునకాలు జనంపై దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి వీధి కుక్కలను పునరావాస కేంద్రాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు. బాలుడిపై కుక్క దాడి చేసిన విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో 26,059 వీధి కుక్కలను గుర్తించామని అన్నారు. బ్లూ క్రాస్ సొసైటీ భాగస్వామ్యంతో ఇప్పటి వరకు 1,874 వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, యాంటీ రేబీస్ టీకాలు వేయిస్తున్నామని తెలిపారు. బ్లూ క్రాస్ సొసైటీ ప్రతీ వారం కుక్కలకు స్టెరిలైజేషన్ చేసి టీకాలు వేస్తున్నారన్నారు. మంగళవారం దుండిగల్ వార్డు ఆఫీసు నందు వీధి కుక్కలు, పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు తెలియ జేశారు. కుక్క పిల్లల నుంచి పెద్ద కుక్కల వరకు తప్పని సరిగా టీకాలు వేసుకునేందుకు ముందుకు రావాలని, గ్రామాల్లో వీధి శునకాలు ఇబ్బందులు ఉంటే 8885343470, 7995824443 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కాలనీలో చెత్త తొలగింపు

పేట్ బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎక్కడ చూసిన చెత్తే.. ఎంఎన్‌రెడ్డినగర్‌లో పడకేసిన పారిశుధ్యం శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి కుత్బుల్లాపూర్ అధికారులు స్పందించారు. దీంతో స్వయంగా కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహా సిబ్బందితో కలిసి కాలనీలో చెత్తను తొలగించారు. కాలనీలను క్లీన్‌గా ఉంచాలని సిబ్బందికి సూచన చేశారు.


సిబ్బందితో చెత్తను తొలగిస్తున్న డీసీ నర్సింహా


బాపూనగర్ రోడ్డు పక్కన దర్శనమిస్తున్న చెత్త కుప్పలు

రోడ్ల పక్కనే చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) :కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ రోడ్ నెంబర్ 3 నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వైపు వెళ్లే రోడ్డులో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. నివాసాలలో స్వచ్ఛ ఆటోల నిర్వాహకులు సరిగా రాకపోవడంతో ప్రజలు అక్కడ డంపింగ్ చేస్తున్నారని, డబ్బులు కూడా అధికంగా డిమాండ్ చేస్తుండడంతో చెత్తను రోడ్లపై, ఓపెన్ ప్లాట్లలో వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజావాణిలో వినతుల వెల్లువ

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప 109వ బ్లాక్‌లో సమస్యలు తాండవిస్తున్నాయి. తాగునీరు, మురుగు, ఇతర మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉప కమిషనర్ నర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4, ఇంజినీరింగ్, యూబీడీ, పారిశుధ్య విభాగాలకు మరో 6 దరఖాస్తులు వచ్చాయి. కమిషనర్ నర్సింహ త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఇదిలా ఉండగా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఇంజనీరింగ్ విభాగానికి 5, టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాసరావు, శ్రీనివాస్, కాళీ, రవి, అనిల్, రమేష్, కృష్ణ, ఉమేష్, నారాయణ, శంకర్, నాగమణి, యాదమ్మ, అరుణ, పావని, దమయంతి, అనిత పాల్గొన్నారు.



డీసీ నర్సింహకు ఫిర్యాదు చేస్తున్న రాజీవ్‌గృహకల్ప వాసులు

జలమండలి కార్యాలయంలో..

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కుత్బుల్లాపూర్‌లో పలువురు డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై జలమండలి జీఎం మాధవికి వినతి పత్రాన్ని అందజేయగా, త్వరలో సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లో గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కేర్ ఆస్పత్రి నాంపల్లి వారి సౌజన్యంతో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీమ గుండె, షుగర్ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. దాదాపు 200మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో రాఘవులు, ఖాజామియా, ఎల్లయ్య, లక్ష్మీనాద్, తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రాఘవులు


ఆస్పత్రి ఎదుట బైఠాయించిన బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు

విద్యుత్ షాక్‌తో కంప్రెషర్ ఆపరేటర్ మృతి

మియాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లో భవన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యాపేట నాగారానికి చెందిన ఓర్సు శ్రీను (39) కంప్రెషన్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విధుల్లో భాగంగా సోమవారం మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లో భవన నిర్మాణ పనులకు వచ్చాడు. సెల్లార్‌లో ఉన్న బండరాయిని తవ్వేందుకు పనులు ప్రారంభించాడు. మధ్యాహ్నా సమయంలో పనిలో ఉండగా బోర్ మోటార్ వైర్ నుంచి కరెంట్ ప్రవహించి శ్రీను విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన కార్మికులు వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే శ్రీను మృతిచెందినట్లు చెప్పారు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న మియాపూర్ పోలీసులు బాధితులకు నచ్చజెప్పి ఆందోళన విరమించేలా చర్యలు తీసుకున్నారు.

భవనం పైనుంచి దూకి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఓ రిటైర్డ్ ఉద్యోగి కూకట్‌పల్లిలో తను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కైత్లాపూర్ మెయిన్‌రోడ్డు మెరీనా స్కై గేటెడ్ కమ్యూనిటీ పెందుర్తి వీర్రాజు (67), సత్యవతి దంపతులు ఏడాది కాలంగా నివాసం ఉంటున్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి అయిన వీర్రాజుకు 2020 మెదడులో బ్లడ్ క్లాట్ అయింది. అప్పటి నుంచి ఆయన నరాల బలహీనతతో బాధపడుతుండేవారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా, నయం కాకపోవడంతో సోమవారం ఉదయం తను నివాసం ఉండే ఫ్లాట్ బాల్కనీ నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాంధీ ఆస్పత్రికి తరలించారు. వీర్రాజు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశానవాటికను అభివృద్ధి చేయకుంటే ఆమరణ దీక్ష


కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న అఖిలపక్ష నేతలు

నిజాంపేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్‌లో శ్మశాన వాటిక, అంబీర్ చెరువులో ఆక్రమణలు, బతుకమ్మ ఘాట్ సమస్యలపై ప్రగతినగర్ వ్యవస్థాపకులు, అఖిలపక్ష నేతలు కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్‌తో వారు ప్రగతినగర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా శ్మశాన వాటికను ఉపయోగిస్తున్నామని, దానిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. శ్మశాన వాటికను అభివృద్ధి చేయక పోతే ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేసి, శ్మశాన వాటికను, బతుకమ్మ ఘాట్, బతుకమ్మ విగ్రహం, ప్రజల సౌకర్యార్థం టాయిలెట్స్, స్టేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. బతుకమ్మ ఘాట్‌ని అద్దెకు ఇవ్వకూడదన్నారు. వర్షాకాలంలో అత్యవసర బృందాలను ఏర్పాటు చేసి వినాయక చవితికి సౌకర్యాలు కల్పించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చేసినందుకు ఎన్ఎంసీ కమిషనర్‌కు నేతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ మాజీ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, చల్లా ఇంద్రజిత్‌రెడ్డి, అఖిల పక్ష నేతలు అరవింద్ నాయుడు, తులసీదాస్, వెంకట్ రాజ్యం, జస్వంత్ , రమేష్, నబ్బి, కామయ్య, లింగ మూర్తి, ధన్‌రాజ్, కె. రాములు, యాదగిరి గౌడ్, నర్సింహరాజు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.